


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 30 ఏప్రిల్ 2025 : పేజీలు 8


## హార్టికల్చర్ హబ్‌గా కడప

**ఉద్యాన సాగుతో.. రైతుకు ఆర్థిక పరిపుష్టి**

**కడప ఉద్యాన సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**





కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

ఉద్యాన పంటల సాగుతో.. రైతులకు తక్కువ ఖర్చుతో.. అధిక లాభాలతో పాటు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. జిల్లాను హార్టికల్చరల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా రైతులను ఉద్యాన సాగులో ప్రోత్సాహం కల్పించే దిశగా మంగళవారం ఊటుకురులోని మాధవి కన్వె న్షనల్ హాల్‌లో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ధ్యక్షతన "కడప ఉద్యాన సమ్మేళనం" (కడప హార్టికల్చర్ కాంక్లేవ్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తోపాటు జేసీ అదితిసింగ్, కడప, జమ్మలమడు గు, ప్రొద్దుటూరు, మైదుకూరు ఎమ్మెల్యేలు ఆర్. మాధవి రెడ్డి, సి.ఆదినారాయణ రెడ్డి, ఎన్. వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్‌లు హాజరు కాగా ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డా. జి. శేఖర్ బాబు, రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివా సులు, తిరుపతి నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి, ఆనంతరా జుపేట డా.వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల హెచ్ఓడి, ప్రొఫెసర్లు డా. శివప్రసాద్, డా. రాజా నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా జివిఎలో 45 శాతం వాటా ఒక్క ఉద్యాన ఉత్పతులు ద్వారా వస్తోందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిఎస్‌డిపిలో జిల్లా వాటా శాతాన్ని పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించడం ..మిగతా 3పేజీలో

## నో..పర్మిషన్!




2లో

### అటవీ అనుమతుల్లో.. జాప్యం!

- గువ్వలచెరువు టన్నెల్ అలైన్‌మెంట్‌కు రాని అనుమతులు
- పూర్తిస్థాయి డీపీఆర్‌కు మరో ఆరునెలలు గడువు
- వ్యయం రూ.1200కోట్లకు పైగా పెరిగే అవకాశం
- వేంపల్లి-పొద్దుటూరు-చాగలమర్రి రోడ్డు భూసేకరణలోను నత్తనడక
- రాజుపాళెం, చాగలమర్రిలోనే అవార్డుపాస్

కడప బ్యూరో - మేజర్‌న్యూస్


జాతీయ రహదారుల విస్తరణ పనులు వేగంగా ముందుకు సాగడం లేదు. అటవీశాఖ అనుమతుల్లో జరుగుతున్న జాప్యం విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారింది. ఎంతో కీలకమైన కడప- అన్నమయ్య జిల్లాల మధ్య (బెంగళూరు రహదారి) ఉన్న గువ్వలచెరువు ఘాట్‌లో రూ.1000 కోట్లతో టన్నెల్ తవ్వకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇప్పటికే మొదటి దశ సర్వే పూర్తి చేసి అటవీ శాఖ అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. అయితే అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదు. డీపీఆర్ సిద్ధం కాలేదు. ప్రస్తుతం పూర్తిస్థాయి సర్వే జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సర్వే పూర్తయ్యేందుకు మరో ఆరు నెలలు గడువు పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తరువాతే జిల్లా అధికారులు కేంద్రానికి పూర్తిస్థాయిలో డీపీఆర్ పంపనున్నారు. అదే విధంగా వేంపల్లి-పొద్దుటూరు-చాగలమర్రి మధ్య రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులు జరుగుతున్నాయి. రాజుపాళెం, చాగలమర్రి మండలాల భూసేకరణకు సంబంధించి అవార్డు పాస్ కాగా మిగిలిన మండలాల్లో భూసేకరణ నెమ్మదిగా సాగుతోంది. కాగా, జిల్లాలోని కీలక రహదారుల అభివృద్ధి అంతా అటవీ అనుమతుల చుట్టూనే ముడిపడి వుంది. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సైతం ఇప్పటికే ప్రభుత్వానికి పలు నివేదికలు పంపారు. అటవీ అనుమతులకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పెద్దలు స్పందించాల్సిన అవసరం ఉంది. లేకుంటే కేంద్ర ప్రాజెక్టులు జిల్లాకు మంజూరైనా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు.

**మాజీమంత్రి వీరారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన**

## డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి...!

బద్వేల్, మేజర్‌న్యూస్ :

ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను కూటమి ప్రభుత్వం 10 జిల్లాలకు సహకార బ్యాంకు (డీసీసీబీ), జిల్లా సహకార మార్కె టింగ్ సంఘాల (డీసీఎంఎస్) చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా డీస సీ బ్యాంక్ చైర్మన్‌గా అట్లూరు మండలానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూ ర్యనారాయణ రెడ్డిని నియమిస్తూ ప్రకటన జారీ చేయడంతో బద్వేల్ నియోజకవర్గంలో టిడిపి కార్య కర్తలు హర్షం వ్యక్తం చేస్తూ బాలా సంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశా రు. అనంతరం మంగళవారం ఉదయం డిసిసి బ్యాంక్ చైర్మన్ ..మిగతా 2పేజీలో



### నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

.. వార్త 4 పేజీలో

### చందనోత్సవములో శ్రీచెన్నకేశవ స్వామి..

4లో



**సామాన్యుడికి**

## న్యాయం జరగాలి

- క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలి
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

2లో




కడప క్రైం - మేజర్ న్యూస్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుల ఫిర్యాదులకు తక్షణం స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ

# నో..పర్మిషన్!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. జిల్లా అధికారులు శక్తిమించి పని చేస్తున్నా అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎన్‌హెచ్ ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రానికి సంబంధించి రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 8 జాతీయ రహదారులతో పాటు మరో 14 ఎన్‌హెచ్ లను పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రూ.4,744 కోట్లతో అభివృద్ధి చేయనుంది. అందులో కడప-చిత్తూరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కీలకమైన కడప- రాయచోటి మధ్య తీవ్ర ఇబ్బందికరంగా ఉన్న గువ్వలచెరువు ఘాట్‌లో ఆరు కిలోమీటర్ల మేర సొరం(టన్నెల్) మార్గం తవ్వాలని నిర్ణయించింది. గత రెండు నెలల క్రితం టన్నెల్ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాయచోటి-కడప మార్గంలో 211/500 కి.మీ నుంచి 217/200కి.మీ సెక్షన్ల లో నాలుగు వరుసల రహదారితో కూడిన టన్నెల్ నిర్మాణం ఈ ఏడాది వార్షిక బడ్జెట్ ప్రణాళికలో చేర్చినట్లు కేంద్రం స్పష్టం చేసింది. దీనికోసం రూ.1000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిపై మొదటి దశ సర్వే పూర్తయింది. టన్నెల్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు అవసరం ఉన్నందున, ఆ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన వెంటనే టన్నెల్‌తో పాటు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. రెండు నెలల్లో అటవీ అనుమతుల వ్యవహారాన్ని పూర్తి చేసి టెండర్లను పిలవాలని ఎన్‌హెచ్ అధికారులు భావించారు. ఈ సొరంగ మార్గం తవ్వకం వలన ఏపి- కర్ణాటక రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. అయితే ప్రతిపాదనలు పంపి నెలలు గడుస్తున్నా అటవీశాఖ నుంచి అనుమతులు రాలేదు. అలైన్‌మెంట్ అనుమతులు వచ్చిన తరువాతే పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధమవుతుంది. కానీ అనుమతుల జాప్యం కారణంగా డీపీఆర్ సిద్ధం చేసేందుకు మరో ఆరునెలల కాలం పట్టే అవకాశం ఉంది. డీపీఆర్ సిద్ధమైతే రూ.1000 కోట్ల అంచనా మొత్తం రూ.1200 కోట్లకుపైగా పెరిగే అవకాశం ఉంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సైతం అటవీశాఖ అనుమతుల కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. జిల్లా అటవీశాఖ అధికారులు సైతం అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా కడప జిల్లాకు సంబంధించి రూ.3500 కోట్లతో మూడు రహదారులను విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో రూ.1.080 కోట్ల కు సంబంధించి టెండర్లు పిలవగా.. మరో రూ.1,321 కోట్లకు టెండర్లు పరిశీలన దశలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని పలు జాతీయ రహదారుల పనుల విస్తరణకు కేంద్రం ఆమోదించింది. అయితే ఖారత్ మాల పరియోజన కింద దేశవ్యాప్తంగా రూ.2 లక్షల కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ పనులు చేపట్టారు. ఎన్‌హెచ్ బడ్జెట్ కు మించి పనులు రాష్ట్రానికి మంజూరవడంతో రెండేళ్ల కాలంగా వీటిని తాత్కాలికంగా కేంద్రం నిలిపివేసింది. ఇలా ఆగిపోయిన పనుల్లో మన రాష్ట్రంలోని రూ.8,243 కోట్ల విలువైన 8 ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కడప జిల్లాకు సంబంధించి రెండు రహదారులు ఉన్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో జాతీయ రహదారుల విస్తరణ ఆవశ్యకతను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో త్వరలో ఈ పనులు పట్టాలెక్కేందుకు అవకాశం ఏర్పడింది.

**సాగు..తున్న భూసేకరణ..**

కడప జిల్లాకు సంబంధించి వేంపల్లి-పొద్దుటూరు- చాగలమర్రి మధ్య 79 కిలోమీటర్ల రహదారిని నాలుగు లైన్లుగా విస్తరణ పనులు రూ. 1,321 కోట్లతో ప్రతిపాదించారు. ఈ పనులు ప్రస్తుతం టెండర్ల పరిశీలన దశలో ఉన్నాయి. భూసేకరణలో కూడా జాప్యం జరుగుతోంది. ఈ రహదారి పరిధిలోని రాజుపాళెం, చాగలమర్రి మండలాలకు సంబంధించి అవార్డు పాసైంది. మిగిలిన వీరపునాయనిపల్లి, వేంపల్లి, ప్రొద్దుటూరు మండలాల్లో భూసేకరణ సాగుతూనే ఉంది. ఇది పూర్తయిన వెంటనే టెండర్లు పిలిచేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా ముద్దనూరు- పులివెందుల-బి కొత్తపల్లి మధ్య 56 కిలో మీటర్ల రహదారి పనులను రూ.1,080 కోట్లతో విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. దీనికి సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఇలా కడప జిల్లాలో మూడు జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం ఆమోదం తెలపడంతో జిల్లా రూపురేఖలు మారిపోయే అవకాశం ఉంది. రూ.3.500 కోట్లకు పైబడి జాతీయ రహదారులకు కేంద్రం ఖర్చు చేయనుంది. అయితే అటవీ శాఖ అనుమతుల్లోనే తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వ స్థాయిలో స్పందించాల్సి వుంది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని నిర్ధిష్ట గడువు లోపు అనుమతులు పొందేలా కృషి చేయాలి. లేకుంటే జాతీయ ప్రాజెక్టులు మంజూరైనా ఫలితం శూన్యమనే చెప్పాలి.

# అవస్థలు పడుతున్న ఎయిర్టెల్ కస్టమర్

### పట్టించుకుని ఎయిర్టెల్ యజమాన్యం
### సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్





**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలో గత వారం రోజులుగా ఎయిర్టెల్ నెట్వర్క్ గంటల తరబడి సిగ్నల్స్ లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠంకు వచ్చేటువంటి భక్తులు, వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలో ముఖ్యంగా సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ గంటల తరబడి నెట్వర్క్ లేక అధికారులకు సమాధానం చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరంగా ఉపయోగించుకోవాల్సిన రాకపోకలను సమాచారం తెలియకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. మండలంలో నెట్వర్క్ లేకపోవడంతో తీవ్రంగా ఎయిర్టెల్ కస్టమర్స్ కు తీవ్ర నష్టం కలిగిస్తుందని, కావున త్వరగా ఎయిర్టెల్ యాజమాన్యం స్పందించి మరల ఆ ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు.

# మాజీమంత్రి వీరారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి...!

(మొదటి పేజీ తరువాయి)

సూర్యనారాయణ రెడ్డి ఎన్జీవో కాలనీ నందు గల తన కార్యాలయం చేరుకోగా ఆయనను సన్మానించేందుకు కార్యకర్తలు భారీగా చేరుకొని పూల బొకేలతో శాలవాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన కార్యాలయం నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రివర్యులు బిజి వేముల వీరారెడ్డి, కాంస్య విగ్రహానికి భారీ పూలమాలలు వేసి ఆయన పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాలకు భారీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తకు తగిన గుర్తింపు రావాలంటే ఒక తెలుగుదేశం పార్టీకే చెందుతుందని ఆయన అన్నారు. ఇందుకు నిదర్శనం నేనే అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆయన కుమారుడు బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి సలహాలు సూచనలు ప్రకారం పార్టీ కార్యకర్తలతో సమావేశమై వారి సమస్యలు గుర్తించి అదేవిధంగా తమ దృష్టికి వచ్చిన వెంటనే కార్యకర్తలకు ధైర్యం చెబుతూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీకి మద్దతిచ్చిన కార్యకర్తలకు ఇబ్బందులు గురి కాకుండా అన్నివేళలా సహాయ సహకారాలు అందించడం నా పూర్వ జన్మ సుకృతమన్నారు. నా వంతు బాధ్యతగా పార్టీకి



చేసిన సేవలను గుర్తించి ఇంతటి ఉన్నత పదవికి నన్ను నియమించడం పట్ల ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అదేవిధంగా మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితిష్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఇంతటి పదవిని అప్పజెప్పినందుకు మరింత బాధ్యతగా తీసుకొని నా సాయి శక్తుల జిల్లా మరియునియోజకవర్గ స్థాయిలోని ప్రతి కార్యకర్తకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, సింగసాని బుజ్జి, మిత్తికాయల రమణ, బంగారు అంగడి ఆనంద్, మైనార్టీ నాయకుడు జహంగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, టిడిపి కార్యకర్తలు పార్టీ అభిమానులు భారీగా పాల్గొన్నారు. అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన సూర్యనారాయణ రెడ్డిని బద్వేల్, గోపవరం అట్లూరుతో పాటు పలు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సామాన్యుడికి న్యాయం జరగాలి





(మొదటి పేజీ తరువాయి)

ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం
నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో పర్యాటకులు సందర్శించే నదులు, చెరువులు, వంకలు, ఇతర నీరు నిల్వ ఉండే కుంటల వద్ద సరదాగా నీటిలో దిగి ప్రమాదాల బారిన పడకుండా ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులతో పాటు గస్తీని పెంచాలని ఆదేశించారు. జిల్లాలో రాత్రి 10:30 కల్లా షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కడప నగరం రింగ్ రోడ్, ఊటుకూరు సర్కిల్, సాక్షి సర్కిల్, ఇతర శివారు ప్రాంతాలు, ప్రొద్దుటూరు పట్టణ శివారు ప్రాంతా లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి నేరాలకు తావు లేకుండా నిరంతరం విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. ఆకతాయిలు, బహిరంగ మద్యపానంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా ను గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల రహితంగా చేసేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచాలన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మిస్సింగ్ కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, త్వరితగతిన ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల కు అప్పగించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియచేయాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, గతంలో ప్రమాదాలు జరిగిన బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మలుపుల వద్ద అతి వేగం, వేగ నియంత్రణ లేకపోవడం వల్ల అధికంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా ఎస్.పి గారు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హొటళ్లు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు పాల్గొన్నారు.

**పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు..**

విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు. ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు ఇలా..

ఎస్.లింగప్ప, సి.ఐ, జమ్మలమడుగు అర్బన్
ఎస్.కె చాంద్ బాషా, సి.ఐ, పులివెందుల అర్బన్
ఎస్.శ్రీనివాసులు, ఎస్.ఐ, ప్రొద్దుటూరు వన్ టౌన్ పి.ఎస్
పి.మొయినుద్దీన్, ఎస్.ఐ, ముద్దనూరు పి.ఎస్
కె.రఘురామి రెడ్డి పి.సి 2117, ప్రొద్దుటూరు వన్ టౌన్ పి.ఎస్
ఎస్.రాఘవ రెడ్డి, పి.సి 706, చాపాడు పి.ఎస్
వి.వేణుగోపాల్ రెడ్డి, హెచ్.సి 253, వేముల పి.ఎస్
ఎన్.నూరు సాహెబ్, హెచ్.సి 1179, లింగాల పి.ఎస్
బి.ఎల్లా రెడ్డి, పి.సి 3042, పులివెందుల పి.ఎస్
కె.రామ్ రమేష్, పి.సి 3255, పులివెందుల పి.ఎస్
ఎస్.డి రియాజ్, పి.సి 2906, జమ్మలమడుగు పి.ఎస్
కె.దేవదాసు, హెచ్.సి 1987, జమ్మలమడుగు పి.ఎస్
పి.నాగేంద్ర పి.సి 858, జమ్మలమడుగు పి.ఎస్
ఎస్.కె బాషా, పి.సి 2118, సి.సి.ఎస్, కడప
పి.సుదర్శన్ రెడ్డి పి.సి 2838 , సి.సి.ఎస్, కడప
సి.రమేష్, హెచ్.సి 105, ముద్దనూరు పి.ఎస్
ఎన్.గురుమోహన్, పి.సి 3455, ముద్దనూరు పి.ఎస్

## మేడేను జయప్రదం చేద్దాం! కార్మికుల హక్కులను కాపాడుకుందాం!!



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: స్థానిక పాతబస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద మేడేను జయప్రదం చేద్దాం కార్మిక హక్కులను కాపాడుకుందాం అంటూ సిఐటియు నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు టౌన్‌అధ్యక్షులు జి. ఏసుదాసు, కార్యదర్శి దాసరి విజయ్ కమిటీ సభ్యులు కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్.మాట్లాడుతూ 1886సం. అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం ఎనిమిది గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసింది. దీని ఆధారంగా కార్మికులందరికీ 24గంటలను మూడు విభాగాలుగా విభజించి, ఎనిమిది గంటలు నిద్రకు, ఎనిమిది గంటలు పని చేసే దానికి మిగిలిన ఎనిమిది గంటలు తమ దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా నిర్ణయించడం జరిగింది. అప్పటి నుండి ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చింది.కానీ దురదృష్టం ఏమిటంటే కేంద్రంలోని బిజెపిప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 11సంవత్సరాలు కాలంలో కార్మికవర్గానికి ఉన్న అన్ని హక్కులను సౌకర్యాలను నిలుపుదల చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుంది అన్నారు. 8 గంటల పనిదినాన్ని తుంగలో తొక్కి అదనపు పని గంటల పేరుతో పాత విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. శాశ్విత స్వభావం గల పనిని బలహీనపరిచి తాత్కాలిక పని స్వభావాన్ని తీసుకొచ్చే "పరిమితకాలపని" ఫిక్స్ ఎంప్లాయిమెంట్‌ని, తీసుకొచ్చి అమలు చేస్తుంది. దీని ద్వారా కార్మికులకు అమలు కావాల్సిన చట్టబద్ధ సౌకర్యాలు,హక్కులు అమలు కాకుండా పోయే ప్రమాదం ఉంది అన్నారు. దీనిని కార్మిక వర్గం అంతా ఏకమై కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి శేఖర్, అధ్యక్షులు నాగన్న, ప్రభావతమ్మ, మైఖేల్,నాగేంద్ర,దివాకర్, ప్రసాదు,సిద్ధపల్లె భాష, పాములేటి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమం

**కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన జిల్లా కమిటీ**

**జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈ సమావేశంలో ఏప్రిల్ 9వ తేదీన అహ్మదాబాద్ లోని ఎఐసిసి సమావేశంలో ఆమోదించబడిన తీర్మానం, 25వ తేదీ విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ముఖ్యాంశాలను నాయకులందరికీ వివరించారు. మే నెలలో జరగబోయే సంవిధాన్ బచావో అభియాన్ కార్యక్రమం జిల్లాస్థాయిలో, నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో జరుగు కార్యక్రమాల ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్తలు రామ సుధాకర్ రెడ్డి (మైదుకూరు), ఇర్ఫాన్ భాష (ప్రొద్దుటూరు) శివ మోహన్ రెడ్డి (జమ్మలమడుగు) ధ్రువకుమార్ రెడ్డి (పులివెందుల), జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ .టి. సుబ్రహ్మణ్యం, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెన్నపూస సులోచనమ్మ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా మైనుద్దీన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రఫీక్ మొహిద్దీన్ ఖాన్, కమల్ భాష, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సంజయ్ కాంత, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుల్లాయప్ప, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు చల్లా వెంకట రాజశేఖర్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ రెడ్డి, గున్నంపాటి వెంకటరమణ, నాగరత్న గౌడ్, గౌరీదేవి, గద్దె సునీత, ఆసిఫ్ ఖాన్ హమీద్ పాలగిరి శివ పాల్గొన్నారు.

# హార్టికల్చర్ హబ్‌గా కడప

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతోందన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జిల్లాలు ఎంత మేర ఎక్కడ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ఆ ప్రక్రియలో జిల్లాలో 4 గ్రోత్ ఇంజన్స్‌ను గుర్తించామన్నారు. జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల్లో 15 శాతం అభివృద్ధి చేయొచ్చన్నారు. జిల్లాలో ప్రధానంగా అరటి, చీనీ, పసుపు, ఉల్లిగడ్డ మొదలైన ప్రధాన పంటలను జిల్లా ఉద్యాన గ్రోత్ ఇంజన్స్‌గా గుర్తించామన్నారు. ఈ ప్రధాన పంటలను రాష్ట్ర, దేశస్థాయితో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదే ఉద్దేశ్యంతో కడపలో జాతీయస్థాయి కాంక్లేవ్‌ని ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎకరాకు 69 టన్నుల మేర అరటి పంట ఉత్పత్తి జరుగుతుంటే మన కడప జిల్లాలో మాత్రమే ఎకరాకు 66 టన్నుల వరకు దిగుబడిని అందుకుంటున్నామన్నారు. మన జిల్లాలో పండిన అరటి పంటకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు, ఆదరణ లబిస్తోందంటే.. ఈ విషయం మన జిల్లాకే గర్వకారణం అన్నారు. "కడప ఉద్యాన సమ్మేళనం" వేదిక ద్వారా చాలా ముఖ్యమైన అంశాలను, రైతుల ప్రాథమిక అవసరాలు, సమస్యలు, సందేహాలపై శాస్త్రవేత్తలు, ప్రెసిషన్ అగ్రికల్చర్ లో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. సోలార్ కోల్డ్ స్టోరేజ్ ద్వారా అతి తక్కువ ధరతో, తక్కువ నిర్వహణ వ్యయంతో అధునాతన సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుకు 365 రోజులూ ఆదయాన్నిచ్చే వ్యవసాయ, ఉద్యాన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. లేటెస్ట్ టెక్నాలజికల్ డెవలప్‌మెంట్, ప్రీ హార్వెస్ట్, హార్వెస్ట్, పోస్ట్ హార్వెస్ట్ ఈ మూడు స్థాయిలో కూడా చివరి వరకు టైఅప్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారని, ప్రతి దాంట్లో ప్రోడక్ట్ ఫర్ఫెక్షన్ తీసుకోవచ్చని, గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లాలంటే నాణ్యత అవసరమన్నారు. కడప జిల్లా ఉద్యాన ఉత్పత్తులను బ్రాండింగ్ చేయడం, ప్రచారం కల్పించడం, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం, మార్కెట్లో పోటీతత్వం పెంచడం, రైతులకు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన పెంపొందించడం, రెండింతలు ఆదాయం రైతుకు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కడప జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలన్నారు. అరటి ఉత్పత్తిలో దేశంలోనే దేశంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు మాట్లాడుతూ ఉద్యాన పంటలకు అన్ని వనరులు పుష్కలంగా ఉన్న కడపలో ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చెందుతోందన్నారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని తీసుకువచ్చిందని, అందులో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ఆకర్షణీయమైన ప్రోత్సాహాలను ప్రకటించిందన్నారు. రాష్ట్ర హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ రైతు సోదరులు కూడా గ్రోత్ వాల్యూ ఎడిషన్ (జీవీఏ) గురించి తెలుసుకోవాలన్నారు. జివిస్టి గ్రోత్ పెరగడానికి రాబోయే 10-15 సంవత్సరాలలో వ్యవసాయం, ఫిషరీస్, అనిమల్ హస్బండ్రీ, సిరికల్చర్, ఉద్యాన శాఖ లాంటి అనుబంధ సంస్థలు చాలా అవసరం అన్నారు. ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే ఉద్యాన పంటలను సాగుచేసే రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి మారాలన్నారు.

**జిల్లాలో ఉద్యాన పంటలకు అపారమైన అవకాశాలు..**



కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు అపారమైన అవకాశాలు, సదుపాయాలు ఉన్నాయని, అందుకు సంబంధించిన ఉత్పత్తుల నిల్వకు అవసరమైన శీతల గిడ్డంగుల నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా అవసరమన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ కడప ఉద్యాన సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కి, వారి యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది ఈ సమ్మేళనాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కడప ఉద్యాన సమ్మేళనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని కోరుకుంటున్నామని, ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యాన రంగంలో కొన్ని సవాళ్లు ఉన్నాయని, పోస్ట్ హార్వెస్ట్‌లో ఆ నష్టాలు 10- 15 శాతం ఉన్నాయని, ఆ నష్టాలను ఎంత తగ్గించగలిగితే రైతులకు అంత ఆదాయం పెంచగలుగుతామన్నారు. పంటల ఉత్పాదకత పెంచాలని అదే సమయంలో నాణ్యత ప్రధానంగా ఉండేలా చూడాలని, కడప బ్రాండ్ ఏర్పాటు చేయాలన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఉద్యన శాఖ పాత్ర ఎంతో కీలకం అని పేర్కొన్నారు. మన కడప జిల్లాలో పండిన బనాన విదేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందుతోందంటే జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు కృషీ ఫలితమే అన్నారు. కాదు స్టోరేజీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ఎంతో అవసరం ఉందన్నారు. నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. మధుమతి మాట్లాడుతూ జిల్లాలో వాటర్ రిసోర్స్ ఎంతో అనుకూలంగా ఆశాజనకంగా ఉన్నాయని. అన్ని రకాల పంటలు మన రాష్ట్రంలో పండిస్తున్నాం అంటే గర్వకారణం అన్నారు.

**జిల్లాలో 64,288 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు..**

జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి మాట్లాడుతూ జిల్లాలో పండిస్తున్న అరటి, మామిడి, చీనీ తదితర పంటలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయన్నారు. జిల్లాలో 64,288 హెక్టార్ల విస్తీర్ణంలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయన్నారు. 14,91,154 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పాదకత ఉందన్నారు. అందులో పండ్ల తోటలు 42,699 హెక్టార్లలో 11,71,865 మెట్రిక్ టన్నులు, కూరగాయలు 12,165 హెక్టార్లలో 2,84,853 మెట్రిక్ టన్నులు, సుగంధ ద్రవ్యాలు 7,532 హెక్టార్లలో 18,552 మెట్రిక్ టన్నులు, పువ్వులు 1,890 హెక్టార్లలో 15,884 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని చేయడం జరుగుతోందన్నారు. కాగా ఉద్యాన పంటల సాగులో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి సుభాషిణి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర రావు, పశుసంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, హార్టికల్చర్ అధికారి జ్యోతిర్మయి, మార్కెటింగ్, ఉద్యాన, సంబందిత అధికారులు, రైతులు, శాస్త్రవేత్తలు, ఉద్యాన కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1న మే డే జయప్రదం చేయండి ఏఐటీయూసీ పిలుపు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా మే ఒకటీని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పట్టణ నాయకులు ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోం నందు విలేకరులతో మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకత్వం నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో,కార్మికవాడలో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 8గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8గంటల పని,8 గంటల విశ్రాంతి,8గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈహక్కును కాల రాయడం దుర్మార్గమని చెప్పారు. 12గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈసమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ప్రతాప్, సురేష్ పాల్గొన్నారు.

# మే డే ను జయప్రదం చేద్దాం

**సిపీఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ పిలుపు**





**కలసపాడు మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే పర్వదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన శ్రామికులు ఉపాధి హామీ కూలీలు రైతులు ప్రజలు మే డే కార్య క్రమం ను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మేడే "ను కార్మిక వర్గ సంఘీభావాన్ని తెలియజెప్పే అంతర్జాతీయ దినంగా యావత్ ప్రపంచము జరుపుకుంటున్నది మే డే కేవలం దీనిలో ఉన్న అంతరంగ తరంగాలు మానవ హక్కుల పరిరక్షణ చట్టం కింద ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టలనేదే సిపిఐ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మొక్కుబడిగా జరుపుకునే ఒకానొక ధోరణి ఇటీవల కాలంలో శ్రామికులు కర్షకులు దళిత గిరిజన ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పెట్టుబడి దారుల దాడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో విఫలమయ్యారనిఅన్నారు. ఒకవైపు నయా ఉదారవాద విధానలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రజోపయోగ పథకాలు అమలు చేసే కార్మికుల శ్రేయస్ కోసం ప్రభుత్వ యంత్రాంగం ప్రణాళిక బద్దంగా కృషి చేసి కార్మికుల హక్కులకు భంగం కలగకుండా చేయాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని గురువారం ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు.నిచ్చారు.

## యానిమేటర్ పై చర్యలు తీసుకోండి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం చిదానంద నగర్ కు చెందిన చామంతి డ్వాక్రా గ్రూప్ సభ్యులు మంగళవారం యానిమేటర్ బిబి చాంద్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి డ్వాక్రా లో చామంతి గ్రూప్ గా ఉన్నామని తెలిపారు. ప్రతి నెల క్రమం తప్పకుండా బ్యాంకులో డబ్బులు కడుతూ ఉన్నామని, ప్రస్తుతం తమ గ్రూపు పేరు మీద ఉన్న లోన్ అయిపోయి 5 నెలలు అయినట్లు తెలిపారు. మరల లోన్ పెట్టమని యానిమేటర్ బిబి చాంద్ ను అడిగితే 2 వేల నుండి 3 వేల రూపాయల వరకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు ఇస్తామని చెప్పినను లోన్ పెట్టకుండా మీ ఫైల్ కడపకు పంపించానని, కడప నుండి ఫైల్ వచ్చిన వెంటనే లోన్ పెడతానని యానిమేటర్ చెప్పడం జరిగిందని వారు తెలిపారు. చివరకు బ్యాంక్ అధికారులను ఈ విషయంపై కలిసి మాట్లాడగా మీ ఫైలు ఇంతవరకు పెట్టలేదని సమాధానం చెప్పినట్లు తెలిపారు. అనంతరం యానిమేటర్ కు ఫోన్ చేస్తుంటే ఆమె సరైన సమాధానం చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యానిమేటర్ పై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## ఎస్సైని సన్మానించిన మండల ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి




**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** మండలంలో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య బదిలీ అయ్యారు. మంగళవారం మండల ఇన్‌చ్చార్జి తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి ఎస్సై కృష్ణయ్యను దృశ్యాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. మండలంలో అనతికాలంలోనే ప్రజా మన్ననలు పొంది ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర మెడికల్ స్టోర్ ఆంజనేయులు, సుబ్బరామయ్య, అమర్నాథ్, నాగేంద్ర, బాలే రామంజుల్ రెడ్డి, వెంకటమల్లప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాది దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని బికేయం వీధిలో ది కడప జ్యువెలరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్‌లో ఉగ్రవాది దాడిలో మరణించిన వారికి మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పహాల్గామా ఉగ్రవాది దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల తో నివాళులర్పించా మన్నారు. ప్రపంచంలో మతసా మరస్యానికి ప్రతీకగా భారతదేశం నిలుస్తుందన్నారు. భారతీయులంతా ఇటువంటి సంఘటనతో ఎంతో దిగ్భ్రాంతికి గురయ్యారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘుట నలను జరగకూడదని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి (బంగారు రాజా), గౌరవ అధ్యక్షుడు సయ్యద్ సలావుద్దీన్, ఉపాధ్యక్షుడు గోవిందు నాగరాజు, సెక్రెటరీ సయ్యద్ చాంద్ బాషా, ట్రెజరర్ ఆకుల రాజమోహన్ జువెలరీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

### జిల్లా వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాలు - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి




**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** జిల్లాలో మే 4న నీట్ యూజీ-2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలు లో నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై... నీట్ యూజీ అధికారులు,విద్యా శాఖా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రొద్దుటూరులో రెండు పరీక్ష కేంద్రాలు, కడప జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఈ పరీక్షల్లో మొత్తం 2428 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుబడ్డ భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు.కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను సూపరింటెండెంట్లు, పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు.దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు హాజరగు అభ్యర్దులు సెల్ ఫోన్, లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేవని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా ఉదయము సాయంత్ర వేళల్లో అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద క్రౌడ్ గుమి కూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.పరీక్ష కేంద్రము సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ ,కడప కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ నీట్ సిటీ కోఆర్డినేటర్ మునిష్ మీనా, నీట్ ప్రొద్దుటూరు సిటీ కోఆర్డినేటర్ గంగయ్య, నీట్ యూజీ నోడల్ అధికారులు, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు, ,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రొద్దుటూరు పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలు..**

అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్, (మెయిన్), టి.బి రోడ్ ప్రొద్దుటూరు, వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగి వేమన యూనివర్సిటీ, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు.

**కడప నగర పరిధిలో ఆరు పరీక్ష కేంద్రాలు..**

ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నాగరాజు పేట, కడప, ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గర్ల్స్) హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కడప, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, ఎంసిహెచ్ఎస్ మెయిన్స్, అన్నమయ్య సర్కిల్ దగ్గర కడప, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, కడప, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,చిన్న చౌక్, కడప, వై ఆర్ జెడ్పిహెచ్ స్కూల్ (గర్ల్స్), జడ్పీహెచ్ఎస్ కాలనీ, చిన్నచౌక్,కడప కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

# చందనోత్సవములో.. శ్రీ చెన్నకేశవ స్వామి

### హనుమత్, మయూరి వాహన సేవల్లో స్వామి వార్లు - నవకుంభ ఆరాధన కుంకుమార్చన రుద్రాభిషేకం

**వల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజు స్వామి వార్ల అలంకరణ అభిషేకాలు పూజా కార్యక్రమాలతో పుష్పగిరి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి, బ్రహ్మోత్సవాల వేడుకలను చూసి భక్తులు తరించి పోతున్నారు, గత పూర్వ వైభవం స్వామి వార్ల వాహన సేవలు అంబరాన్ని అంటుతున్నాయి, బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయమే శ్రీ లక్ష్మీ చెన్నకేశ స్వామి వారికి సుప్రభాత సేవ చందనోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు, ఆ తర్వాత భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు, విశ్వక సేన, నవ కుంభ ఆరాధన, నిత్యహోమాలు, బలి ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు, రాత్రి హనుమత్ వాహనంపై లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ మాడవీధుల గుండా ఉత్సవం సాగింది శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం కలిశారాధన, నిత్య హోమంలో కామాక్షి అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజలు జరిగాయి, రాత్రి మయూరి వాహనంపై శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు, శ్రీ శ్రీ శ్రీ విద్యా శంకర భారతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివార్ల వాహన సేవ ఉత్సవాల్లో ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అర్చకులు అఖిల్ స్వామి, శ్రీనివాసమూర్తి స్వామి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..

**నేడు ఓల్డ్ కేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలు**



పుష్పగిరి శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి (ప్లేడ్ బ్లైట్స్) తోఓల్డ్ కేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలను ఏర్పాటు చేసినట్లు కార్య నిర్వాహకులు వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, నిమ్మకాయల శివ శంకర్ రెడ్డి, నిమ్మకాయల రమణారెడ్డి ఆదినిమ్మాయ పల్లి మాజీ ఉపసర్పంచ్ తెలిపారు, ఈ పోటీలో గెలుపొందిన వృషభ రాజములకు ప్రథమ రూ60,116 వేలు రెండవ రూ40,116 వేలు మూడవ రూ20,116 నాల్గవ రూ10,116 వేలు ఐదవ రూ8,116 వేలు ఆరవ రూ5,116 వేల బహుమతులు అందజేస్తారు.

# హెల్త్ సెంటర్‌కు మెరుగైన సదుపాయాలు

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అవసరమయ్యే మౌలిక సదుపాయాలకు కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రూ 2 లక్షల ఆర్థిక సహకారం అందజేశారని ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయంతో కొన్ని రోజులుగా ఆగిపోయిన ఎక్స్‌రే ల్యాబ్ టెస్టింగ్ పరికరాలు ఎమ్మెల్యే ఆర్థిక సహాయంతో పనిచేస్తాయని తెలిపారు, అన్ని విధాలుగా కమలాపురం ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యం అన్నారు, జిల్లాలోని కమలాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వైద్యం అందించడంలో ప్రథమ స్థానంలో నిలిపేలా వైద్య అధికారులు కృషి చేయాలని అందుకు ఎమ్మెల్యే సహకారం ఉంటుందన్నారు.

**ఎమ్మెల్యే రెండు లక్షల ఆర్థిక సహాయం**



# పండ్లు, శీతలపానీయాలకు డిమాండ్




పులివెందుల మేజర్ న్యూస్ మార్చి మాసంలోనే మండే ఎండలకు జనం విలవిల్లాడుతున్నారు. ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు పండ్లు, శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. వేడిమి నుంచి రక్షించుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఎండ తాపాన్ని తట్టుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నారు. చల్లని నీటి కోసం ఇళ్లలో నీటి బాటిళ్లను ఫ్రిజ్‌లో పెడుతున్నారు. తలకు టోపీలు, ముఖానికి తెల్లని చేతిరుమాళ్లు కట్టుకోవడం, మహిళలు ముఖానికి చేతులను కప్పే దుస్తులు ధరించకుండా బయటకు వెళ్లడం లేదు. ప్రజలు నీడ, చల్లని గాలి, శీతల పానీయాల కోసం వెతుకుతున్నారు. పట్టణాలతో పాటు గ్రామాల్లో శీతల పానీయాలు, కొబ్బరి బొండాలు దుకాణాలు వెలిశాయి. ప్రజలు, వాహనదారులు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయాలు, కొబ్బరి బొండాల దుకాణాల వద్దకు చేరుకుంటున్నారు. చల్లదనం ఇచ్చే పుచ్చకాయలు, కొబ్బరి బొండాలు, దోసకాయలు, పండ్ల రసాలు, శీతల పానీయాలు, ఐస్‌క్రీంలకు గిరాకీ భలే పెరిగింది. ఖర్చులకు వెరవకుండా వేసవిలో సేదదీరడానికి అందుబాటులో ఉండే సదు పాయాలను సమకూర్చుకు నేందుకు సిద్ధమయరు. ఎండలో ఎక్కువ సేపు పనిచేయ కూడదు. నెత్తిన టోపీ ధరించాలి. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎండలో తిరిగేట పృుడు పూర్తి స్థాయిలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. ఒత్తిడికి గురి కాకుండా పనిచేయాలి. వడదెబ్బ బారిన పడినవారు గ్లూకోజ్, ఎలక్ట్రోల్ ఓఆర్ఎస్‌ను నీటిలో కలిపి తరచూ తాగాలి. పండ్ల రసాలు తీసుకోవాలి. ప్రాథమిక చికిత్సలో భాగంగా చల్లని నీటితో శరీరాన్ని తుడవడం, చిటికెడు ఉప్పు, చెంచా పంచదార కలిపిన నీటిని తాగి దగ్గరలోని ఆసుపత్రిని సంప్రదించాలి.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను, రితిష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి




బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మం చూరి సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మను వారి నివాసంలో మంగళవారంమర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి రావడం కోసం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపి శాలువా కప్పి సన్మానించి పుష్పగుచ్చం తో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డికి తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటాను అన్నారు. కార్యక్రమంలో అట్లూరు బద్వేల్ గోపవరం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన మండల పరిషత్ ఉద్యోగులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాలనా సంస్కరణలతో జడ్పీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగల సంఘం బద్వేల్ యూనిట్ జాయింట్ సెక్రెటరీ బొల్లు సుజనేంద్ర, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి మల్లికార్జునరావు లు పేర్కొన్నారు. సోమవారం వారు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి సంస్కరణలను తాము స్వాగతిస్తున్నామని కానీ కొన్ని లోటుపాట్లను సరిచేస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు జీవో ఎంఎస్ 35 తో జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తున్న పరిపాలన అధికారులకు ఎంపీడీవోల పదోన్నతుల కోటాలో తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణయ్య, జస్వంత్, సందీప్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామికి ఘనంగా పూజలు

## నేడు సీతారాముల కళ్యాణం మహోత్సవం



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులోని రామాలయం వీధిలో వెలసియున్న శ్రీ సీతారామచంద్ర ఆలయం నందు మంగళవారము ఘనంగా సీతారామచంద్ర స్వాములకు పూజలు నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయం నిర్మించి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళ, బుధ వారాలు సీతారామ కళ్యాణం నిర్వహించాలని కమిటీ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం నుంచి ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహమూర్తి శర్మ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు సీతారామస్వామి దర్శించుకుని కాయ కర్పూరం ముక్కులు చెల్లించారు. ఇక్కడికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నేడు శ్రీ సీతారాములకు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పాశం లక్ష్మీ నరసయ్య దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

## పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:

పట్టణానికి చెందిన పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం వారు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డిని సత్కరించారు. స్థానిక చిన్న శెట్టిపల్లి బైపాస్ రోడ్డులో పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం వారోత్సవాలు ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వ హించాగా, ఈ వారోత్సవ సభలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా సహకరించిన శాసన సభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డిని మంగళవారం మండలంలోని కామనూరు గ్రామంలోని ఆయన స్వగృహంలో, రూరల్ తాలూకా పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలుపకుంటూ పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం వారు ఎమ్మెల్యేని శాలువతొ సత్కరించి మొక్కను అందజేశారు. కార్య క్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు బోనం గురివి రెడ్డి, మందిరం సభ్యులు ఆవుల బాలరాజు, పిల్లి లాజరు, గౌసానవీన్, నరేష్, పాల్గొన్నారు.

# సమస్యల సుడి గుండంలో వేంపల్లి గ్రామ పంచాయతి

## సమస్యలపై డిప్యూటీ సీఎంకు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్ న్యూస్: మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లో వున్న వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సమస్యల సుడి గుండంలో కొట్టుమిట్టాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖ రాశారు. దాదాపు 60 వేల జనాభా వున్న వేంపల్లి లొ పారిశుధ్యం పడకేసిందని, మురికి కూపం లా తయారయిందని అన్నారు. గత మార్చి నెల 5వ తేదీన అక్రమాలు జరిగాయని ఈవో ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈవోఆర్డి ని బదిలీ చేసింది. అప్పటి నుండి ఈవో, ఈవోఆర్డి లు లేక పారిశుధ్యం అధ్వానంగా మారిందన్నారు. అవినీతి ఆరోపణలు, రాజకీయ జోక్యం తో భయపడి ఇక్కడికి ఎవ్వరూ రావడం లేదని తెలిపారు. పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి 6 నెలలుగా జీతాలు లేవు. 60 మంది గ్రామ సచివాలయ సిబ్బందికి 2 నెలలుగా జీతాలు లేవు. మురికి నీటి కాలువలు చెత్త, చెదారం, ప్లాస్టిక్ సామాగ్రితో నిండిపోయాయి. మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తూ వుంది. పందులు, కుక్కలు, ఆవులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాయిడ్ వ్యాధులు విజృంభించి. భూగర్భ జలాలు అడు గంటిపోయి బోర్లు ఎండిపోయాయి. రు1.40 కోట్లతో నిర్మించిన రైతు బజార్ పంచాయితీ రాజ్ ,మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయం లేక ప్రారంభానికి నోచుకోలేదు. సంపద కేంద్రం దరిద్ర కేంద్రంగా దర్శనమిస్తోంది. నియోజక వర్గ ఎమ్మెల్యే జగన్ కు ప్రతి పక్ష నాయకుని హెూదా తప్ప నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదు. స్థానిక అధికార కూటమి నాయకులు పట్టించుకోవడం లేదు. జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వుంది. ఈ నేపథ్యం లో సంబంధిత పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా కనీసం మీరైనా దృష్టి సారించాలని , ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈవో, ఈవోఆర్డి లను నియమించాలని, సిబ్బందికి వేతనాలు వెంటనే చెల్లించాలని, పారి శుద్యం పై దృష్టి పెట్టాలని, త్రాగు నీటి సమస్యపై దృష్టి పెట్టాలని, రైతు బజార్ ను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు లేఖ రాశారు.

# బడి ఈడు పిల్లల విద్యపై అవగాహన సదస్సు కార్డ్స్ సంస్థ డీడీలు



కలసపాడు మేజర్ న్యూస్ : పేద పిల్లల విద్య అభివృద్ధి కోసం కార్డ్స్ సంస్థ రాయల సీమ ప్రాంతంలో బాలబాటలను స్థాపించి విద్య, ఆర్థిక,సామాజిక రంగాలలో పేదలు అభివృద్ధి కి 22 సంవత్సరాల నుంచి పనిచేస్తూన్నాయి. పేద పిల్లలకు గురుకుల పాఠశాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను దళిత వర్గాలకు అందే విధంగా కార్డ్స్ సంస్థ గత 22సంవత్సరాలనుండి కృషి చేస్తుందని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ అన్నారు రాయలసీమ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యతో పాటు ప్రభుత్వ పథకాలను ఆయా సమాజ వర్గాలకు అందెవిధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఏప్రిల్ మే నెలలో బడి ఈడు పిల్లల్ని స్కూల్లో చేర్చి విధంగా ఆర్‌సిఓ లు ఏసిఓలు డివోలు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఏసిఒ ఎస్. ఓబులేష్ కడప జిల్లా బాలబాట సిబ్బంది ఆర్‌సిఒ రాజు, ఆర్‌సిఒ జి.గుర వయ్య, ఏసిఒ కే.ఓబయ్య,నంద్యాల ఆర్‌సిఒ జాన్సన్ పాల్గొన్నారు

# ఔషధ గుణాల సిరి.. ఉసిరి...

పులివెందుల మేజర్ న్యూస్ ఉసిరిని ఔషధ గుణాల సిరి.. ఆరోగ్య సిరి అని పిలుస్తారు. ప్రకృతిపరంగా సహజ సిద్ధంగా లభించే వాటిలో ఉసిరి ఒకటి.. ఇవి కూడా సీజన్ పరంగానే లభిస్తాయి. ఉసిరికాయలు బిపి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు దివ్య ఔషధంలా పనిచేస్తాయి. ఈ ఉసిరిని సాగు కూడా చేపడతారు. సన్న నిమ్మ, చీని, మామిడి, సపోటా, సీతాఫలం తరహాలోనే ఉసిరి కూడా రైతుకు కొన్ని ఏళ్ల పాటు ఆదాయాన్ని అందిస్తాయి. ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్న ఉసిరి ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ముసలితనాన్ని నిరోధించి వనంతో శక్తివంతులుగా చేయడంలో దివ్య ఔషధంగా పనిచేస్తుంది. ప్రతి ఒక్కరూ ఒక రకమైన ఎలర్జీ తో సతమతమవుతూ ఉంటారు. కాలుష్య ప్రభావంతో 30% ఏదో రకమైన ఎలర్జీతో బాధపడుతుంటారు. ఈ ఎలర్జీ అస్మా రూపంలో ఎగ్జిమా రూపంలో ఉంటుంది. ఎలర్జీ నుంచి రక్షణ కల్పించడంలో ఉసిరికాయ ఎంతో దోహదపడుతుంది. ఉసిరి ఫంగస్ నిరోధకంగా రక్తనాళాలలో కలిగే ప్లేక్ నిరోధకంగా క్యాన్సర్ నిరోధకంగా జీవకణా ల్లో డిఎన్ఏ కు పెంచడం ద్వారా రోగ నిరోధకంగా పనిచేస్తుంది. మనకు లభించే ఆహార పదార్థాలు అన్నింటిలో అత్యద్భుతమైన యాంటీ యాక్సిడెంట్ గుణాలు పదార్థం కలిగి ఉంటుంది. శరీరంలో నిరంతరం జరిగే జీవ ప్రక్రియతో పాటు కాలుష్యం వల్ల శరీరంలో కణాల మధ్య జరిగే నష్టాన్ని వారించడంలో చక్కటి పాత్ర పోషిస్తుంది. అనారోగ్యాన్ని కలిగించే కణ విభజనను ఉసిరి నివారిస్తుంది. ఉసిరికాయ నిజానికి అద్భుతమైన ఫలంగానే భావించాలి. పరిగణించే సూపర్ ఫుడ్‌గా పరిగణించే పసుపు కంటే ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు రెండు రెట్లు అధికంగా ఉంటాయి. ఉసిరిలో దానిమ్మకాయ కంటే 60 రెట్లు అధికం గా ఉంటాయి. ఉసిరిలో శరీరానికి అత్యంత అవసరమైన విటమిన్ సి1800 మిల్లీగ్రాములు. 17 మిల్లీగ్రాముల పాస్ఫరస్, 26 మిల్లీ గ్రాముల రోప్ తో ఫాల్, కలిగి ఉంటాయి. కమజాలాన్ని కలిపి ఉంచే పునరుత్పత్తి



చేయడం ద్వారా కీళ్ల నొప్పుల నుంచి, చర్మవ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఇలా ఉసిరికాయలు బహుళ ప్రయోజనాలు లెగిస్తాయి. వీటిని పచ్చళ్ళుగా( ఊరుగాయ) తయారు చేసుకుని ఎంచక్కా ఆరగించే అవకాశం ఉంది. కాకుండా వీటిని నిల్వ చేసుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఈ ఉసిరి చెట్టును చాలామంది ఇంటి పెరటి భాగంలో పెంపకం చేపడుతారు.

**కార్తీక మాసంలో ఉసిరి చెట్టు ప్రత్యేకత:**

కార్తీక మాసంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేకత ఉంది. ఈ చెట్టును దేవతామూర్తులుగా ప్రజలు భావిస్తారు. వనభోజనాల సమయంలో ఉసిరి చెట్టు కిందనే భోజనం చేయడం సంప్రదాయంగా వస్తోంది. అందుకే కార్తీక మాసంలో దేవతలు కొలువుదీరిన ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచి ఫలితాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. అంతేకాదు కార్తీక పౌర్ణమి రోజున శివాలయాల వద్ద భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ఉసిరి కాయలపై దీపాలు వెలిగిస్తారు. ఉసిరి చెట్టు అటు వైదిక పరంగా ఇటు భక్తి పరంగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పడంలో సందేహం లేదు.

# క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించిన ఎంఈఓ



చెన్నూరు మేజర్ న్యూస్: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో ప్రత్యేక అవసరాల గల పిల్లలకు విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో చెన్నూరు మండలం భవిత సెంటర్లో నుంచి పరుగు పందెం పోటీల్లో పాల్గొని 100 మీటర్లలో ప్రథమ బహుమతి, 200 మీటర్లలో తృతీయ బహుమతి సాధించిన భవిత కేంద్రం విద్యార్థి బి.సుబ్బారెడ్డిని మండలం విద్యా శాఖధికారి-2సునీత మంగళవారం అభినందించారు. పది పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించడంతో ఎంఈఓ-2తో పాటు ప్రధానోపాధ్యాయులు పద్మనాభం, జెఈఆర్‌టిలు శ్రీదేవి, కళావతి విద్యార్థి సుబ్బారెడ్డిని అభినందించి మోమెంటో అందచేశారు. కార్యక్రమంలో సిఆర్‌యంటి గురయ్య పాల్గొన్నారు.

# అందరినీ కలుపుకొనే వ్యక్తి ప్రభాకర్ యాదవ్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అందరినీ కలుపుకొనే వ్యక్తి ప్రభాకర్ యాదవ్ అని తెలుగు సంఘాల ఐక్య వేదిక కువైట్ కన్వీనర్ కుదరవల్లి సుధాకర్ రావు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు సంఘాల ఐక్యవేదిక కువైట్ ఉపాధ్యక్షులు, ఉద్య ఎన్నారై అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం కువైట్ లోని గల్ఫ్ బాబాయ్ స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా అందరినీ కలుపుకొనే వ్యక్తి ప్రభాకర్ యాదవ్ అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగు దేశం కువైట్ అధ్యక్షులు ఈశ్వర్ నాయుడు, గల్ఫ్ జనసేన ఎన్నారై అధ్యక్షులు శ్రీకాంత్ కాంచన, జనసేన కువైట్ అధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, ధనమ్మ గ్రూప్



అధినేత తోట చంగల్ రాయుడు, ఉజ్వల సేవా సమితి అధ్యక్షులు అల్లం రాము యాదవ్, ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు అబ్బిగారి నాగేంద్ర రాయల్, గల్ఫ్ బాబాయ్ గిరి కాసా, జనసేనా ఓబులేసు, ఆంజనేయులు, శివ, ప్రసాద్, వై కోట క్రికెట్ టీమ్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లను అభినందించిన విజయ జ్యోతి

పులివెందుల మేజర్ న్యూస్ వైయస్సార్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ల పనితీరును జిల్లా అధ్యక్షురాలు మంగళవారం జిల్లా కమిటీ ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా మొదటి స్థానంలో మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి (పులివెందుల) రెండవ స్థానంలో ఇర్ఫాన్ బాషా (ప్రొద్దుటూరు) మూడో స్థానంలో శివ మోహన్ రెడ్డి (జమ్మలమడుగు) మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, శివ మోహన్ రెడ్డి లను విజయ జ్యోతి దుశ్యాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పని చేశారన్నారు. వచ్చే సార్వత్రికఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇంకా ముందుకు పోవాలన్నారు.



# నేడు జక్కా జ్యోతి ఫుడ్ ప్రాజెక్ట్స్‌లో పి 4 ట్రయల్ రన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నేడు జక్కా జ్యోతి ఫుడ్ ప్రాజెక్ట్స్ లో పి 4 ట్రయల్ రన్ నిర్వహిస్తున్నామని జక్కా జ్యోతి ఫుడ్ ప్రాజెక్ట్స్ సీఈఓ జక్కా పెద్దన్న తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకే ప్రొద్దుటూరులో 100 రోజుల పి 4 ట్రయల్ రన్ ను ప్రారంభిస్తున్నామని, కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మెల్యేలంతా విచ్చేస్తున్నారని వివరించారు. కావున నేటి ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో యువత పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కా జ్యోతి ఫుడ్ ప్రాజెక్ట్స్ మేనేజర్ ఆర్.అజయ్, సిఎఫ్ఒ రాజా, సిఓఓ జె. మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోండి

## గ్రంథాలయ అధికారి శేఖర్

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం లోని గ్రంథాలయంలో మంగళవారం సమ్మర్ కాంప్‌లో బాగంగా పిల్లలకు క్యారమ్స్ చెస్ పిల్లలకు ఆటల పోటీలను గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా జాతీయ నాయకుల కథలు పుస్తకాలు చదివి వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ పిల్లలు సమ్మర్‌లో గ్రంథాలయాల్లో నిర్వహించు కార్యక్రమాల్లో పాల్గొని విజ్ఞాన తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని. ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు ఉదయం 8గంటల నుండి 11 గంటలవరకు తరగతులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ తరగతులలో విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధి పెంపొందించేందుకు కథలు చదవడం, రాయడం, పుస్తకాలు చదవడం, విలువలు విద్య, స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్, పెయింటింగ్ పేపర్ క్రాఫ్ట్, డ్యాన్స్, చెస్, జికె, యోగ అంశాలను నేర్పిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సింహాద్రి పురం గ్రంథాలయ అధికారి శేఖర్ విద్యార్థులు పాఠకులు పాల్గన్నారు.



# మేడేను జయప్రదం చేయండి



కలసపాడు మేజర్ న్యూస్ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కాంట్రాక్టు విభాగం ( ఏఐటీయూసీ అనుబంధ సంఘం) జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మైదుకూరు డివిజన్ నాయకులు నవీన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలసపాడు సెక్షన్ ఆఫీస్ వద్ద మేడేకు సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మేడే "ను కార్మిక వర్గ సంఘీభావాన్ని తెలియ జెప్పే అంతర్జాతీ య దినంగా యావత్ ప్రపంచము జరుపుకుంటున్నది కేవలం దీనిలో ఉన్న విప్లమ శాన్ని విస్మరించి మొక్కుబడిగా జరుపుకునే ఒకానొక ధోరణి ఇటీవల కాలంలో కార్యవర్గంలో తలెత్తుతున్నది అన్నారు. మార్కెట్ అమరవీరుల త్యాగాలను మాటల్లో కీర్తించినప్పటికీ పెట్టుబడిదారుల దాడులకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడంలో విఫలమయ్యారని చెప్పొచ్చు అన్నారు. ఒకవైపు నయా ఉదారవాద విధానలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని త్రిప్పి కొట్టేందుకై కార్మిక వర్గాన్ని ఐక్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తహ తహ లాడుతుంది, ఆదానికి విద్యుత్ రంగాన్ని ఇవ్వాలని శరవేగంగా అడుగులు వేస్తుందని అన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్ రీడర్ల ఉపాధి పై నష్టం ఉన్నందున వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనర్జీ అసిస్టెంట్లకు ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని వారిని విద్యుత్ ఉద్యోగాలు గుర్తించాలని అన్నారు. నూతన షిఫ్ట్ ఆపరేటల కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మైదుకూరు డివిజన్ నాయకులు సుబ్బయ్య, నాగేశ్వరరెడ్డి, ప్రతాప్ రెడ్డి, కలసపాడు. సబ్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కోసమే రిలే నిరాహార దీక్షలు

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : ఆర్టిసి సంస్థలో పనిచేసే కార్మికుల మరియు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే 2 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్టు డిపో కార్యదర్శి శివుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ.పి.పి.టి.డి ఉద్యోగుల డిమాండ్స్, ఉద్యోగుల ఉద్యోగ.భద్రతా సర్క్యులర్ 1/2019 ను అమలు చేయాలి, అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ ఆపాలి, గత 4సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి, ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలి. ఈ.హెచ్.ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరించాలి, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలి, 114 జీవో లో పొందిన పరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్స్ లను రూ. 150 నుంచి రూ. 400 వరకు చెల్లింపులు చేయాలి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ పరంగా వేతనాలు చెల్లించాలి, ఏపీఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలి, తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలు కేటాయించాలి, డిప్టేషన్లను కొనసాగించాలి, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్‌లో మంజూరు చేయాలి, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిచాలి, రిటైర్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలనీ తదితర సమస్యలు వెంటనే పరిష్కరించడం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప రీజినల్ కార్యదర్శి సుధాకర్ సమస్యల గురించి కార్మికులకు క్షుణ్ణంగా తెలిపారు. ఈ దీక్షలో రీజనల్ చైర్మన్ శేషన్న, కమిటీ మెంబర్ రవిబాబు, సిసిఎస్ డెలికేట్ కాంతయ్య, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎం వలి అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

వేముల మేజర్ న్యూస్ రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలు కావాలని ఎస్ఎంఎస్ జీఎం శ్రీనివాసరావు సీనియర్ మేనేజర్ రామకృష్ణ డిజిఎం రాములు అన్నారు. మంగళవారం తుమ్మల పల్లి ఎస్ఎంఎస్ క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎంఎస్ కంపెనీ మాజీ చైర్మన్ అభయ్ సన్ చీటీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. రక్తదాన శిబిరంలో సుమారు వందమంది కార్మికులు రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు రక్తదానంపై ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దన్నారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యంతో పాటు ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు అందువల్ల ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ పవన్‌కుమార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ కుమార్ అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశంకర జయంతి, భగవద్గీత శిక్షణా తరగతులు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శ్రీ శంకర జయంతి, భగవద్గీత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని శ్రీ కైవల్య సత్సంగం సభ్యులు తెలిపారు. శ్రీ కైవల్య సత్సంగం వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ జగద్గురు శ్రీ కైవల్య తీర్థ స్వాముల వారి అధ్వర్యంలో లైట్ పాలెం వారి సెంటర్ లోని ఎం.వి.ఎస్. శ్రీ కైవల్య సత్సంగం ధ్యాన మందిరంలో శ్రీ శంకర జయంతిని మూడు రోజుల పాటు అనగా ఏప్రిల్ 30, మే 1,2 వతేది వరకు దిగ్విజయంగా జరుపుటకు నిశ్చయించారని వివరించారు. శ్రీశంకరాచార్యులవారు రచించిన గ్రంథాల పారాయణం, వాటిపై ఆధ్యాత్మిక విశ్లేషణలపై శ్రీ కైవల్య తీర్థ స్వాముల వారు, మాతృశ్రీ జ్ఞానేశ్వరమ్మ, శ్రీ కైవల్య సత్సంగం సభ్యుల ఉపన్యాసములు ఉంటాయని తెలిపారు. ఈ మూడు రోజులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, సాయంత్రం 5.30 గంటల నుండి 8 గంటల వరకు పారాయణాలు, ఉపన్యాసాలు ఉంటాయన్నారు. తదుపరి మే 3వ తేది నుండి 25 వరకు ఉదయం7.30 నుండి 9.30 వరకు భగవద్గీత వేసవి శిక్షణా తరగతుల ఎంవిఎస్ శ్రీ కైవల్య సత్సంగం ధ్యాన మందిరంలో ప్రారంభమవుతాయని, గత 15 సంవత్సరాల నుండి భగవద్గీత శిక్షణా తరగతులు గురువు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వివరించారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించిన పఠన పోటీలలో బహుమతులు పొందారని తెలిపారు. ఎప్పటిలాగే 4వ తరగతి నుండి 7 వ తరగతి వరకు జూనియర్స్ విభాగము, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు సీనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రధానము చేస్తారని, పోటీలో పాల్గొన్న వారందరికీ ఎప్పటిలాగే కన్సోలేషన్ బహుమతులు అందచేస్తారని, శిక్షణా తరగతులకు అందరూ అర్హులే అని, ప్రతి రోజు చిన్నారులకు స్నాక్స్ ఇస్తారని వివరించారు.

# వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా నేడు లైట్లు స్విచ్ ఆఫ్ చేసి నిరసన : జేఏసీ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వక్ఫ్ సవరణ చట్టం కు వ్యతిరేకంగా నేడు లైట్లు స్విచ్ ఆఫ్ చేసి నిరసన తెలపాలని జేఏసీ సభ్యులు షేక్ సలీం, హీదాయతుల్లా, మౌలానా మక్బుల్ అహమ్మద్ కోరారు. మంగళవారం వారు ఈ విషయమై మాట్లాడుతూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు ప్రొద్దుటూరు జేఏసీ ఆధ్వర్యంలో 2025 వక్ఫ్ సవర్ణ చట్టం కేంద్రం వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఏప్రిల్ 30 వ తేదీ రాత్రి 9:00 నుండి 9:15 నిమిషాల వరకు లైట్ స్విచ్ ఆఫ్ చేసి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమన్ని పట్టణ ప్రజలు చుట్టూ ప్రాంతాల వారు ప్రజా సంఘాల వారు, లౌకికవాదులు, రాజ్యాంగ పరిరక్షణ వాదులు, కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ చట్టాని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తూ మీ గృహాలు, ఆఫీస్, షాప్, ఫ్యాక్టరీ, కంపెనీల లో లైట్ స్విచ్ ఆఫ్ చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.

# కడుమూరు లక్ష్మీదేవి నేత్రదానం





పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం కచేరి రోడ్ లోని నాగయ్య ఆశ్రమంలో నివాసం ఉంటున్న కడుమూరు లక్ష్మీదేవి (50 సంవత్సరాలు) మంగళవారం మరణించడం తో ఆశ్రమం నిర్వాహకులు రమాదేవి, అంధుల ఆశ్రమం నిర్వాహకులు రామ్ మోహన్ , వెంకటేష్, వెంకటమ్మ, గంగమ్మలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీశ్ తో కలిసి అంధుల ఆశ్రమం వెళ్ళి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లా డుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన 7093204537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఆశ్రమం నిర్వాహకులకు సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్లాల బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

## మే 8 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



రాజుపాళెం,మేజర్ న్యూస్: అతి పురాతనవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ శ్రీ భీమలింగేశ్వర స్వామివార్ల బ్రహ్మోత్సవాల ఆహ్వానగోడపత్రికను మంగళవారం ధ్యాన మందిరంలో ఆవిష్కరించారు మే నెల 8న గురువారం అంకురార్పణం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి 9న శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం 11న ఆదివారం హనుమంతోత్సవం 12న సోమవారం రాత్రి గరుడోత్సవం శ్రీ నటరాజ కళాక్షేత్రం ప్రొద్దుటూరు వారిచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన 14న బుధవారం రథోత్సవం 16న శుక్రవారం స్వామివార్ల చక్రస్నానం ధ్వజా అవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి రమణ మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకుగారి రామ సుబ్బారెడ్డి సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు

కడప పార్లమెంట్ యువతఉపాధ్యక్షులు బాషాజహంగీర్ బాషా ఆధ్వర్యంలో..

# డిసిసి బ్యాంకు ఛైర్మెన్‌ను గజమాలతో ఘనంగా సన్మానం



బద్వేల్ మేజర్ న్యూస్ అట్లూరు మండలానికి చెందిన రైల్వే కాంట్రాక్టర్ ప్రముఖ వ్యాపారవేత్త మంచూరి సూర్యనారాయణ రెడ్డి ని కడపజిల్లా డిసిసి సహకార బ్యాంకు ఛైర్మెన్‌గా ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ ఎంపిక చేయడంపట్ల బద్వేల్ టిడిపి కార్యకర్తలు బాణాసంచా పేలుస్తా. ఆనందచాలని పండుగలాగా నిర్వహించారు ఆయనను పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవిని ఇవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మా అభిమానులలో ఆనందం వ్యక్తపరుస్తున్నా ఈ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని ఆయన కార్యాలయము నందు మంగళవారం మంచూరు సూర్య నారాయణ రెడ్డిని తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా మంగళవారం ఎన్జీవోకాలనీ అయన కార్యాలయము నందు గజమాల శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జహంగీర్ బాషా మాట్లాడుతూ ఆపదలో ఎవరు వున్నా నేను ఉన్నానంటూ ఆదుకునే మంచి వ్యక్తి తెలుగు దేశం పార్టీ లో కీలక పాత్ర పోషిస్తున్న సూర్యనారాయణ రెడ్డిని జిల్లా సహకార బ్యాంకు ఛైర్మెన్‌గా పార్టీ అధిష్టానంకు టిడిపి నియోజకవర్గ సమన్వయ కర్త రితీష్‌రెడ్డి మాజీ ఎంఎల్ ఏ విజయమ్మ సిఫారసు చేసి ఆయనకు జిల్లా పదవి దక్కేలా చేయడం సంతోషం అన్నారు సూర్య నారాయణ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని తెలిపారు. కార్యక్రమంలో సిరిగిరి పల్లె ముస్తఫా ముద్రెడ్డి ఎల్లారెడ్డి మాచుపల్లి కృష్ణారెడ్డి మహ బూబ్ బాషా సత్తార్ రఫీ గోరే నరసింహారెడ్డి కేశవ జిలాని పాల్గొన్నారు.

## ఐటిఐ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

వేంపల్లి, మేజర్ న్యూస్: వేంపల్లిలోని శ్రీ కందుల ఓబుళ రెడ్డి చారిటీస్ ఐటిఐలో 25-26 సంవత్సరానికి వివిధ ట్రేడ్స్ లో చేరడానికి 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ ప్రసాదరావు ఒక ప్రకటన లో కోరారు. ఐటిఐ లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ సివిల్,డీజిల్ మెకానిక్ వెల్డర్ మరియు ప్లంబర్ కోర్సులు కలవని తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులని మే నెల 20వ తేదీ లోపల దరఖాస్తులు ఇస్తే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ప్లంబర్ కోర్స్ కు 10వ తరగతి ఫెయిల్ అయిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఇతర వివరాలకు ఐటిఐ లో సంప్రదించవలెనని కోరారు.



# చదరంగం ఆడితే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతుంది

### ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ భారతి

కడప సిటీ మేజర్ న్యూస్ కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు రెండవ రోజున జిరాఫీ చెస్ , పర్యావరణం పరిరక్షణ మీద తరగతులు నిర్వహించడం జరిగినది. ఉదయం 8 గంటలకు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీమతి భారతి జిరాఫీ చెస్ ఆడటంలో మెలుకువలు నేర్పించారు,చదరంగం ఆడడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మెరుగుపడతాయి అని ఇది మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తుంది మరియు చిత్తవైకల్యం ముప్పును తగ్గిస్తుంది. చెస్ ఆడటం ద్వారా సృజనాత్మకత, ప్రణాళికా నైపుణ్యాలు, మరియు వ్యూహాత్మక ఆలోచనా సామర్థ్యం పెరుగుతాయిని భారతి చెప్పారు. సాధారణ చదరంగంలో గేమ్ డ్రా అవుతుంది జిరాఫీ చదరంగం అనేది కొత్త డ్రా లెస్ బోర్డ్ గేమ్. దీనిని 68 చదరపు బోర్డుపై ఆడతారు. ప్రామాణిక చెస్ బోర్డుకు ప్రతి వైపు జిరాఫీలను జోడిస్తారు. జిరాఫీలు మొత్తం 4 చతురస్రాల్లో 301 లేదా 103 నమూనాలో పొడవైన ఆకారంలో 4 చతురస్రాలను దూకుతాయి. మిగిలిన ముక్కల కదలికలు ప్రామాణిక చదరంగంలో మాదిరిగానే ఉంటాయి. జిరాఫీలు చదరంగం ఆడటంలో పాల్గొంటాయి కాబట్టి, దీనిని జిరాఫీ చదరంగం అని పిలుస్తారు. ప్రతి క్రీడాకారుడు 18 ముక్కలతో ఆడతాడు: 1 రాజు 1 రాణి 2 రూక్స్ 2 బిషప్‌లు 2 నైట్స్ 2 జిరాఫీలు 8బంటులు ఉంటాయి అని విద్యార్థు లకు తెలియ జేసారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక నాయకులూ టీచర్ దేవదత్తం మొక్కలు పెంపకం వల్ల పర్యావరణం లో జరిగే మార్పులు వివరిస్తూ




పాటల రూపంలో వివరించడం జరిగినది. క్యూబ్ మరియు ఫజిల్స్ ను శ్రీ చరణ్ విద్యార్థులకు నేర్పించడం జరిగినది ఈ సమ్మర్ క్యాంపులో వివిధ స్కూల్స్ సంబందించిన విద్యార్థులు అధిక సంఖ్యా లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిశెట్టి పవన్ ,లైబ్రేరియన్స్ యస్.వి.సుబ్రమణ్యం, కె.నవాబ్ జాన్ ,టి.సురేష్ ,జేమ్స్ , యస్ గౌస్ బాష , కె సుబ్బమ్మ , జనవిజ్ఞాన వేదికనాయకులూ క్రాఫ్ట్ టీచర్ రంగనాయకులు , విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

డిపాజిట్ చెల్లించని కారణంగా

# మళ్లీ వాయిదాపడ్డ ముద్దనూరు బస్టాండ్ వేలం పాట

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు గ్రామపంచాయతీ సంబంధిం చిన ముద్ద నూరు బస్టాండ్ వేలం పాట మళ్లీ వాయిదా పడింది. ఎవ్వరు డిపాజిట్ కట్టక పోవడంతో బస్టాండ్ వేలం పాటను ముద్ద నూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నర సింహులు వాయిదా వేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని వేలం పాటల అంటే, కేవలం ఒక్క బస్టాండ్ వేలం పాట ద్వారానే ముద్దనూరు గ్రామ పంచా యతీకి అత్యధిక ఆదాయం వస్తుంది. అలాంటి బస్టాండ్ వేలంపాట జరగకుండా వాయి దా పడుతూనే వస్తోంది. గతంలో ఈ వేలం పాట మూడుసార్లు వాయిదా పడింది. సోమవారం ముద్దనూరు గ్రామ పంచాయతీ అధికారులు తిరిగి నాలుగవసారి ముద్ద నూరు బస్టాండ్ వేలంపాట నిర్వహణకు చర్యలు చేపట్టినప్పటికీ జరగ లేదు. ఫలితంగా నాల్గవసారి కూడా ముద్దనూరు బస్టాండుకు నిర్వహించిన వేలం పాట వాయిదా పడింది. బస్టాండ్ వేలంపాటకు ఎవరు డిపా జిట్ చెల్లించకపోవడంతోనే వేలం పాట వాయిదా పడింది. ఇకపోతే బస్టాండ్‌కు నిర్వహించిన వేలంపాటతో పాటు, జంతు వదశాల వేలంపాట కూడా వాయిదా వేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు తెలిపారు. జంతు వధశాల వేలంపాటకు సంబంధించి కేవలం ఒక్కరు డిపాజిట్ చెల్లించి నందున ప్రభుత్వ నిబంధనల మేరకు వాయి దా వేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి వివరించారు. దీంతో బస్టాండ్ వేలంపాట గాని, జంతు వదశాల వేలం పాట గాని జరగక వాయిదా పడింది. ఫలితంగా రెండు వేలం పాటలు పడుతున్నాయి.

## బ్రహ్మంగారి సన్నిధిలో బుల్లి తెర నటులు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని మంగళవారం బుల్లి తెర నటి వనిత,జబర్దస్త్ కామెడీ షో ఫేం ఫణి, దర్శించుకున్నారు. వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థ ప్రసాదన్న అందజేశారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 8వ తరం వంశస్థులు పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వాముల వారిని వారి నివాసంలో కలిసి వారి ఆశీర్వచనములు పొందారు అనంతరం వారికి వెంకటాద్రి స్వాముల వారు తీర్థప్రసాదాలను స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

## మే 2 నుంచి కిశోర వికాసం సమ్మర్ క్యాంపు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ కిశోర వికాసం సమ్మర్ క్యాంపు ద్వారా యువతకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిక అధికారి డి శ్రీ లక్ష్మీ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా కిశోర వికాసం సమ్మర్ క్యాంప్ ప్రతి గ్రామం వార్డుల్లో కిశోర బాలికలకు ముఖ్యంగా 15- 18 మధ్య వయసు కలిగిన అమ్మాయిలకు గ్రూప్స్ ఏర్పాటు చేసి ప్రతి మంగళవారం, శుక్రవారంలో మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరిస్తూ అంగన్వాడి వర్కర్స్ వివోహెచ్‌లు కలిసి దాదాపు 12 అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మే 2 నుంచి జూన్ 10 వరకు ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించాలన్నారు సమావేశంలో సిడిపివోలు సూపర్వైజర్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎం,మండల డెవలప్మెంట్ అధికారులు (241మంది) పాల్గొన్నారు.

## గ్రామ సందర్శనలో ఎంపీడీవో



ముద్దనూరు మేజర్ న్యూస్ : ముద్దనూరు మండలంలోని శెట్టివారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలను ఇవ్వడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. అంగన్వాడి పాఠశాల, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్యం, నీటి తొట్టి, ఎస్ డబ్ల్యూ పిసి, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ పర్యవేక్షించడం జరిగిందని ఎంపీడీవో వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## ఇందిరకు వై.వీ.యూ ...డాక్టరేట్

పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ వాణిజ్యపరంగా లభించే సాధారణ ప్రారంభ పదార్థాలు, పర్యావరణ అనుకూల సింథటిక్ పద్ధతులను ఉపయోగించి మల్టీ ఫంక్షనల్ ఆర్గానిక్ పదార్థాలను కనుగొన్నందుకు వై.వీ.యూ. పీజీ కళాశాల రసాయన శాస్త్రశాఖ స్కాలర్ ఎం. ఇందిరకు యోగివేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు పి. వసుగోవర్ధనరెడ్డి పర్య వేక్షణలో "డెవలప్మెంట్ ఆఫ్ సస్టైనబుల్ ఆర్గానిక్ సింథటిక్ ప్రొటొ కాల్స్ ఎంప్లాయింగ్ ఆయానిక్ లిక్విడ్స్, బెంజిమిడజోలియం సాల్ట్స్ అండ్ అల్ట్రాసోనిక్ ఇర్రేడియేషన్ " అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. పరిశీలించిన నిపుణుల బృందం థీసిస్‌కు డాక్టరేట్ అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఎం.ఇందిరకు డాక్టరేట్ సర్టిఫికెట్ ను వై.వీ,యూ,.. పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కెఎస్వీ.కృష్ణారావు జారీ చేశారు. ఎం.ఇందిర రాసిన 9 పరిశోధన పత్రాలు పలు ప్రఖ్యాత అంతర్జాతీయ పబ్లికేషన్స్: అప్లైడ్ ఆర్గానో మెటాలిక్ కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ రీసెర్చ్ , సస్టైన బుల్ కెమిస్ట్రీ అండ్ ఫార్మసీ వంటి అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమ య్యాయి. 10 జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. ఈమె అనంతపురం జిల్లా, పామిడి మండలం పామిడి గ్రామానికి చెందినవారు. వై.వీ.యూ.. రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్న ఇందిరను పరిశోధన గైడ్ ఆచార్య పి. వసు గోవర్ధన రెడ్డిని ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ప్రిన్సి పల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, కులసచివులు ఆచార్య పి.పద్మ, రసాయన శాస్త్ర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

